మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

■ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి
■ మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర, సెప్టెంబర్ 20 : నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం హత్నూర మండలం నస్తీపూర్ బస్ స్టేజీవద్ద గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ సహకారంతో స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలని తెలిపారు. నేడు ఎన్నో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని వాటిని అందిపుచ్చుకోవాలని తెలిపారు. గ్రామాల్లో మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా మంజూరవుతున్న రుణ సదుపాయాలతో సొంత వ్యాపారాలు చేపట్టి ఉపాధి పొందాలన్నారు. నస్తీపూర్ గ్రామైక్య సంఘం కొన్నేండ్లుగా ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శ సంఘంగా నిలవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో జంగారెడ్డి, డీపీఎం జయశ్రీ, ఎంపీడీవో శంకర్, మాజీ ఎంపీపీ నర్సింహులు, ఏపీఎం దేవేందర్, సీసీలు కిష్టయ్య, మహేశ్, బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, ఎల్చాలమధు, లక్ష్మీనారాయణ, వీరేందర్, శ్రీకాంత్, అజ్మత్ అలీ, నగేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు బీఆర్ఎస్ అండ

హత్నూర, సెప్టెంబర్ 20 : బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని సిరిపుర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పోసంపల్లి నర్సింహాగౌడ్ గతేడాది మృతి చెందాడు. బీఆర్ఎస్ చేపట్టిన క్రియాశీల సభ్యత్వ నమోదుతో మంజూరైన రూ.2లక్షల చెక్కును మృతుడి తల్లి సుశీలకు అందజేశారు. అలాగే మూడు సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు ఉంటుంద న్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దర్గాలో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు

ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

కోహీర్, సెప్టెంబర్ 20 : జహీరాబాద్ మండల పరిధిలోని శేఖాపూర్‌లో ఉన్న హజ్రత్ షేక్ షహబొద్దీన్ దర్గా ఉర్సుకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు శుక్రవారం హాజరయ్యారు. దర్గాను దర్శించుకొని చాదర్, పూలమాలలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేతలు కీజర్‌యాఫై, తట్టు నారాయణ, వెంకటేశం, మచ్చెందర్, హీరురాథోడ్, జగదీశ్వర్, చిన్నారెడ్డి, మహబూబ్‌ఖాన్, విజేందర్‌రెడ్డి, అజీమ్, మూర్తూజ, జుబేర్, హీమ్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, ఫయాజ్, మోహన్‌రాథోడ్ దితరులు ఉన్నారు.

విశ్వకర్మ కులవృత్తిదారులకు లోన్‌మేళా

లబ్ధిదారుడికి రుణ మంజూరు పత్రం అందజేస్తున్న డిప్యూటీ జీఎం

నిజాంపేట్, సెప్టెంబర్ 20 : మండల కేంద్రంలోని ఎస్‌బీఐ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద కుల వృత్తిదారులకు లోన్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబరాబాద్ డిప్యూటీ జీఎం శ్రీకుమార్ రోహిత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక బ్యాంకు మేనేజర్ సురేశ్ మాట్లాడుతూ.. నిజాంపేట బ్రాంచ్‌కు సంబంధించి 71 మంది లబ్ధిదారులు ఉన్నారని, వీరిలో ఆరు గురికి ఇప్పటికే రుణం మంజూరు చేశామన్నారు. మిగతా వారికి రూ.లక్ష మేర రుణ మంజూరు పత్రాలను డిప్యూటీ జీఎం లబ్ధిదారులకు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్లు మురళీ కృష్ణ, మనిశ్‌కుమార్, ఉద్యోగులు పవన్ కల్యాన్, కిష్టయ్య, నిఖిల్, సిబ్బంది తిరుమల రెడ్డి, సంతోశ్, ఎల్లయ్య, అశ్వక్ పాల్గొన్నారు.

గీతమ్ ఎన్‌సీసీ యూనిట్ తనిఖీ

గీతంలో ఎన్‌సీసీ క్యాడెట్లతో బెటాలియన్ కమాండర్ కల్నల్ సునీల్ అబ్రహం

పటాన్‌చెరు, సెప్టెంబర్ 20 : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని ఎన్‌సీసీ యూనిట్‌ను నిజామాబాద్‌లోని 33(తెలంగాణ) బెటాలియన్ ప్రధాన కార్యాలయ కమాండర్ కల్నల్ సునీల్ అబ్రహం శుక్రవారం తనిఖీ చేశారు. ఆయన వెంట 33 బెటాలియన్, సంగారెడ్డి కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రమేశ్ సిరియాల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ మధుసూదన్‌రావు ఉన్నారు. తనిఖీలో భాగంగా కల్నల్ సునీల్ అబ్రహం గీతం ఎన్‌సీసీ క్యాడెట్లతో చర్చించారు. వారి పనితీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతిష్టాత్మక జాతీయ, అంతర్జాతీయ శిబిరాల్లో పాల్గొనేందుకు ఎంపికైన గీతం ఎన్‌సీసీ క్యాడెట్లను అభినందించారు. పలు ప్రాంతాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న వారి వివరాలు వెల్లడించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కల్నల్ సునీల్ అబ్రహంను గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్‌రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఎన్‌సీసీ అధికారి ఎస్ అజయ్‌కుమార్ సన్మానించారు.

ఎన్‌సీసీ కార్యాలయం ప్రారంభం

కంది, సెప్టెంబర్ 20 : కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఎన్‌సీసీ కార్యాలయాన్ని శుక్రవారం ఎన్‌సీసీ గ్రూప్ కమాండర్ కల్నల్ సునీల్ అబ్రహం పారంభించారు. ఈ సందర్భంగా కమాండర్ కల్నల్ క్యాడెట్లను ఉద్దేశించి మాట్లాడారు.

శిథిలావస్థ భవనాన్ని ఖాళీ చేయాలి

లక్ష్మీనగర్ ఇంట్లో అద్దెకుంటున్న వారికి నోటీసు అందజేసున్న సిబ్బంది

బొల్లారం, సెప్టెంబర్ 20 : శిథిలావస్థకు చేరుకున్న భవనంలో ఉండొద్దని, వెంటనే ఖాళీ చేయాలని మున్సిపల్ సిబ్బంది నోటీసులు అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బొల్లారం మున్సిపాలిటీ లక్ష్మీ నగర్ కాలనీకి చెందిన ఓ భవనం శిథిలావస్థకు చేరిందని నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురించిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మంగతాయారు ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది శిథిలావస్థకు చేరిన ఇంట్లో అద్దెకు ఉండే వారిని కలిసి నోటీసులు అందజేశారు. ప్రమాదం పొంచి ఉందని, వెంటనే ఇంటిని ఖాళీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది దినేశ్ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లకు శిక్షణ తరగతులు

శిక్షణకు హాజరైన ఫొటోగ్రాఫర్లు

సంగారెడ్డి, సెప్టెంబర్ 20 : పట్టణంలోని పద్మశాలీ భవన్‌లో సంగారెడ్డి మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణకు సంగారెడ్డి, సదాశివపేట, కంది, పుల్కల్, చౌటకూర్ మండలాల ఫొటోగ్రాఫర్లు హాజరయ్యారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బాలాజి సతీశ్, ప్రధాన కార్యదర్శి భూమయ్య, కోశాధికారి మురళీ, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసు, ప్రేమ్‌సాగర్, తులసి, నర్సింహులు, రవి, అను సురేశ్, రాజు, ఆంజనేయులు, యాదగిరి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన అవసరం

జ్యోతి వెలిగించి పోషణ్ అభియాన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, సెప్టెంబర్ 20 : గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన అవసరమని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో ఈ నెల 1 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న జాతీయ పోషణ మాసంలో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పిల్లల పోషణ, పోషకాహారం, పరిశుభ్రతపై వివరించాలన్నారు. అనంతరం గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ, వైద్య సిబ్బందితో కలెక్టర్ పోషణ్ అభియాన్ అమలుపై ప్రతిజ్ఞ చేయించారు. గర్భిణులకు సామూహిక సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లలితాకుమారి, జిల్లా వైద్యాధికారి గాయత్రీదేవి, మెప్మా పీడీ గీత, డీఈవో వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థినుల స్పోర్ట్స్ డ్రెస్సులకు ఆర్థికసాయం

హెచ్ఎంకు రూ.25వేల నగదును అందజేస్తున్న కార్పొరేటర్

పటాన్‌చెరు, సెప్టెంబర్ 20 : పటాన్‌చెరు పట్టణంలోని బాలికల పాఠశాల విద్యార్థినులకు స్పోర్ట్స్ డ్రెస్సుల కోసం శుక్రవారం కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ రూ.25వేలు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌కు హెచ్ఎం స్పందన చౌదరి విద్యార్థినుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. బాలికల్లోను ప్రతిభావంతులు ఉన్నారని, ప్రోత్సహిస్తే అద్భుతాలు చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఈటీ గౌసుద్దీన్, నర్సింహులు, స్వామి, వీర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి

సమావేశంలో మాట్లాడుతున్న మాణిక్

సంగారెడ్డి, సెప్టెంబర్ 20 : జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల విద్యార్థులకు ఇస్తున్న మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పుడిస్తున్న చార్జీలు సరిపోక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. పలు సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 23న ఛలో సంక్షేమ భవన్ ఎదుట నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి విద్యార్థులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి అశోక్, సహాయ కార్యదర్శి దాసు, నాయకులు సుదర్శన్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు చెప్పాలి

మాట్లాడుతున్న డీఎల్‌పీవో అమృత

రాయికోడ్, సెప్టెంబర్ 20 : ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఓటరు జాబితాను ఏర్పాటు చేశామని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే చెప్పాలని జహీరాబాద్ డీఎల్‌పీవో అమృత అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రాయికోడ్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అమె మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితా, వార్డుల విభజనపై మండల స్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో షరీఫ్, ఎంపీవో అంజలీదేవి పాల్గొన్నారు.

ఓటరు నమోదును పర్యవేక్షించిన పరిశీలకులు

బీఎల్‌వోల సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక పరిశీలకులు శ్రీకాంత్‌రావు

నారాయణఖేడ్, సెప్టెంబర్ 20: నారాయణఖేడ్ డివిజన్ పరిధిలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ ప్రత్యేక పరిశీలకులు శ్రీకాంత్‌రావు, నీలిమ పర్యవేక్షించారు. కార్యక్రమంలో భాగంగా వారు నియోజకవర్గంలో పర్యటించి బీఎల్‌వోలు నిర్వహించిన ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా మార్పులు, చేర్పులు, తొలిగింపుల వివరాలపై ఆరా తీశారు. అనంతరం పరిశీలకులు స్థానిక ఆర్డీవో అశోక చక్రవర్తితో కలిసి నిర్వహించిన బీఎల్‌వోల సమావేశంలో బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. పట్టణంలో 167 పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేయడంతో పాటు సదరు పోలింగ్ కేంద్రం పరిధిలోని ఒక ఇంటిని సందర్శించి బీఎల్‌వోలు చేసిన సర్వేపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ రాజు, ఆర్ఐ మాధవరెడ్డి ఉన్నారు.

మహ్మద్ ప్రవక్త బోధనలు మార్గదర్శకం

ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు, సీఐని సన్మానించిన ముస్లింలు

బొల్లారం, సెప్టెంబర్ 20 : మహ్మద్ ప్రవక్త బోధనలు మార్గదర్శకమని మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి, సీఐ గంగాధరు అన్నారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలను సన్మానించారు. కార్యక్రమంలో మైనార్టీ సోదరులు శాబాజ్, ఆజాం, ఖలీల్, ఖాసీం, అజూబా, అస్లాం, సద్దాం, అల్తాఫ్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి ముందుకు రావాలి

ఆయా సంస్థ ప్రతినిధులతో కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, సెప్టెంబర్ 20 : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కార్పొరేట్ కంపెనీలు ముందుకు రావాలని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని బొంబాయికాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సేల్స్‌ఫోర్స్ బిజినెస్ టెక్నాలజీ, యూనైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థలు రూ.13లక్షలతో చేపట్టిన మరమ్మతులను ఆయా సంస్థల ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపకమిషనర్ సురేశ్, నాయకులు నర్సింహ, రాణి, అజీముద్దీన్, గౌస్, కృష్ణగౌడ్, యాదగిరిరెడ్డి, కంపెనీల ప్రతినిధులు నరేశ్, చంద్రకాంత్, హెడ్‌మాస్టర్ జయశ్రీ, సూపర్‌వైజర్ జ్యోతి, టీచర్లు పద్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోపై చర్యలు తీసుకోవాలి

బీఆర్ఎస్ ఝరాసంగం మండల అధ్యక్షుడు వెంకటేశం

కోహీర్, సెప్టెంబర్ 20 : ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీలతో గురువారం సమావేశం నిర్వహించిన ఎంపీడీవో బీఆర్ఎస్‌కు మాత్రం సమాచారం ఇవ్వలేదని పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షుడు వెంకటేశం ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎంపీడీవో నిర్లక్ష్య పని తీరుపై జహీరాబాద్ ఆర్డీవో రాజుకు ఫిర్యాదు చేశారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ నాయకులను సమావేశానికి ఎందుకు పిలువలేదన్నారు. కేవలం అధికార పార్టీ నాయకులను మాత్రమే ఆహ్వానించారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ, సీపీఎం పార్టీల నేతలను ఆహ్వానించలేదని మండిపడ్డారు. అధికార పార్టీకి ఏజెంటుగా మారిన ఎంపీడీవోపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్డీవోతో పాటు కలెక్టర్‌ను కోరారు.

ఇంటి నిర్మాణానికి అనుమతులు తప్పనిసరి

కంది, సెప్టెంబర్ 20 : ఇంటి నిర్మాణానికి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని ఎంపీవో మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రంలోని లక్ష్మీనగర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిలో పంచాయతీ అనుమతి లేకుండా నిర్మిస్తున్న నిర్మాణ పనులను శుక్రవారం అడ్డుకున్నారు. బేస్‌మెంట్‌కు వేసిన కొన్ని రాళ్లను తొలిగించారు. పనులు నిలిపివేయించామని తెలిపారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి విద్యాధర్ గౌడ్, సిబ్బంది మల్లేశం ఉన్నారు.

23న బ్లాక్ డేను విజయవంతం చేయాలి

హత్నూర, సెప్టెంబర్ 20 : దేశ వ్యాప్తంగా ఈ నెల 23న చేపట్టే బ్లాక్‌డేను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు తెలిపారు. శుక్రవారం ఆయన దౌల్తాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను వ్యతిరేకిస్తూ ఈ నెల 23న దేశవ్యాప్తంగా చేపట్టే బ్లాక్ డేలో అందరూ పాల్గొనాలని కోరారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి

హత్నూర, సెప్టెంబర్ 20 : మెదక్ జిల్లా శివంపేట మండలం కొంతాన్‌పల్లిలో బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని మాలల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మైసయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం దౌల్తాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎస్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ రాజు, రాష్ట్ర నాయకుడు విఠల్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల దాణాగా అజోల్లా

ఝరాసంగం, సెప్టెంబర్ 20 : రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా శుక్రవారం ఝరాసంగం మండల పరిధిలోని పొట్టిపల్లిలో ఏపీలోని విజయవాడ లయోలా వ్యవసాయ కళాశాల విద్యార్థులు, కృషి విజ్ఞాన కేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో అజోల్లా ఉపయోగాలను రైతులకు వివరించారు. అజోల్లా మొక్క వరికి జీవ ఎరువుగా, పాడి పశువులకు మేతగా వేస్తే పాల ఉత్పత్తి పెరుగుతుందని, కోళ్లు, గొర్రెలు, మేకలు, కౌజు పిట్టలు, చేపలకు దాణాగా ఉపయోగిస్తే మంచి లాభాలు వస్తాయని తెలిపారు.

ఊరడమ్మ విగ్రహం ధ్వంసం

జిన్నారం, సెప్టెంబర్ 20 : ఊట్ల పంచాయతీ పరిధిలోని దాదిగూడ గ్రామంలో రెండేండ్ల క్రితం ప్రతిష్ఠించిన గ్రామ దేవత ఊరడమ్మ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. శుక్రవారం గ్రామస్తులు పరిశీలించి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

NOTICE

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT : ZAHEERABAD
I.A.No. 1673 & 1674 OF 2023
IN
O.S.No. 387 OF 2022

Between:
Smt. B.Jyothi ...Petitioner/Plaintiff
AND
Goda Narsimulu & Others ...Respondents/Defendants

To
M.A. Mudassir Siddiqui, S/o. M.A. Qadeer Siddiqui, Age about 28 years, Occ: Business, R/o. H.No. 5-4-109, LIG-1, A.P. Housing Board Colony, Zaheerabad Town, Sangareddy District.

Whereas the above-named plaintiff have filed the above Suit against you and other defendants for Partition and Separate Possession.

You are hereby ordered to appear in the above-named Court in person or through Advocate on 03-10-2024 at 10.30 A.M., failing which the matter will be decided on merits.

//By order of the Court//
Sd/- ASHOK PATIL, JAGADISH,
Advocates
H.No. 2-1-171, N.G.O'S Colony, Zaheerabad, Dist.: Sangareddy.
Place: Zaheerabad, Date: -09-2024.

పరిస్థితి విషమించి వ్యక్తి మృతి

మునిపల్లి, సెప్టెంబర్ 20 : పరిస్థితి విషమించి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని గార్లపల్లిలో శుక్రవారం జరిగింది. మునిపల్లి ఎస్సై రాజేశ్‌నాయక్ తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన మొగులయ్య (32) మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో గురువారం తాగిన మైకంలో గుర్తు తెలియని పురుగు మందు తాగి భార్యకు ఫోన్ చేసి చెప్పాడు. వెంటనే ఆమె చుట్టుపక్కల వారితో కలిసి ఆయనను సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

నాగల్‌గిద్ద, సెప్టెంబర్ 20 : మండల పరిధిలోని ఎర్రబొగడా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మచ్చురి రాజు శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. ఛాతిలో నొప్పి ఉందని తెలియజేయడంతో వైద్యం కోసం నారాయణఖేడ్ దవాఖానకు తరలించామని కుటుంబ సభ్యులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందారని తెలిపారు.

లీడర్‌షిప్‌పై శిక్షణ

సంగారెడ్డి, సెప్టెంబర్ 20 : పట్టణంలోని మెడ్వాన్ కార్యాలయంలో గృహ కార్మిక సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు కెపాసిటీ బిల్డింగ్, లీడర్‌షిప్‌పై శిక్షణ ఇచ్చారు. శుక్రవారం మాన్‌ఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మెడ్వాన్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మెడ్వాన్ కో-ఆర్డినేటర్ స్వప్న, కార్యాలయ కార్యదర్శి అహమ్మద్ ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో జీపీ కార్మికుడు మృతి

అందోల్, సెప్టెంబర్ 20 : కరెంట్ షాక్‌తో పంచాయతీ కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలోని తాలెల్మ గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన మన్నె లక్ష్మయ్య(45) పంచాయతీలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం గ్రామంలో స్తంభాలకు ఏర్పాటు చేసిన లైట్లను సరిచేస్తున్న క్రమంలో విద్యుత్ సరఫరా కావడంతో షాక్‌కు గురై కిందపడిపోయాడు.వెంటనే జోగిపేట ప్రభుత్వ దవఖానాకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జోగిపేట పోలీసులు తెలిపారు.

సీసీ రోడ్ల పరిశీలన

బొల్లారం, సెప్టెంబర్ 20: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు వైఎస్ఆర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ రోజా బాల్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ కిష్టయ్య, కాంట్రాక్టర్, స్థానికులు పాల్గొన్నారు.

గుమ్మడిదలలో వంద పడకల దవాఖానకు గ్రీన్ సిగ్నల్

మంత్రి దామోదర్ రాజనర్సింహకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

గుమ్మడిదల, సెప్టెంబర్ 20 : మండల కేంద్రంలోని పీహెచ్‌సీని వంద పడకల దవాఖానగా ఆధునీకరించడానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. శుక్రవారం గుమ్మడిదలకు చెందిన పీసీసీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్ తదితరులతో కలిసి మంత్రి దామోదర్‌రాజ నర్సింహాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలో ఉన్న పీహెచ్‌సీని వంద పడకల దవాఖానగా ఆధునీకరించాలని వినతిపత్రం అందజేశారు. దీంతో మంత్రి సానూకూలంగా స్పందించారు. పీహెచ్‌సీలో వంద పడకల ఆస్పత్రిగా ఆధునీకరించడానికి శనివారం అదనపు కలెక్టర్‌ను, జిల్లా వైద్యాధికారిని స్థలాన్ని పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు హన్మంత్‌రెడ్డి, శంకర్, శ్రీనివాస్‌ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

వెల్ఫేర